# బీఆర్ఎస్ పాలనలోనే పల్లెలు సస్యశ్యామలం

**మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి నాంపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం**



పెద్దాపురంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల పక్కన బీఆర్ఎస్ నాయకులుపాల్వాయి స్రవంతి, ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి

నాంపల్లి, నవంబర్ 23 : బీఆర్ఎస్ పాలనలోనే పల్లెలన్నీ సస్యశ్యామలంగా మారాయని బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి మండలంలోని నర్సింహులగూడెం, జాన్‌తండా, రామదాసుతండా, పెద్దాపురం, తిరుమలగిరి, మల్లపురాజుపల్లి, తుంగపాడు, గౌరారం ,స్వాములవారి లింగోటం, వడ్డేపల్లి, చిట్టెంపహాడ్, నెవిళ్లగూడెం, దామెర, నేరెళ్లపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు గ్రామస్తులు స్వచ్ఛందంగా హారతులు, బోనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో గెలిచిన ఏడాది కాలంలోని రూ.570 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో రూ. 40 నుంచి 50 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించినట్లు చెప్పారు. మునుగోడు నియోజకవర్గంలో నిర్మిస్తున్న లక్ష్మణాపురం, చర్లగూడెం ప్రాజెక్టులు పూర్తి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. కాంగ్రెసోళ్లు బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. మూడు గంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాల్నో 24 గంటలు ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాల్నో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంట్రాక్టుల పైన ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై ఉండదన్నారు. 12 ఏండ్లుగా ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా కొనసాగిన ఆయన ఏ చిన్న అభివృద్ధి పనులు కూడా చేపట్టలేదని అన్నారు. బంగారు గడ్డ నుంచి కొండమల్లేపల్లి వరకు రూ.56 కోట్ల తో డబుల్ రోడ్డు నిర్మాణం పనులు శంకుస్థాపన చేస్తున్నట్లు ఎన్నికలు పూర్తికాగానే పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో రాగానే మ్యానిఫెస్టో ప్రకారం ప్రజలకు రేషన్‌కార్డు పై సన్న బియ్యం, తెల్ల రేషన్ కార్డు ఉండి గుంట భూమి లేని ప్రతి ఒక్కరికీ సీఎం కేసీఆర్ బీమాతో ఏదైనా ప్రమాదం సంభవిస్తే రూ.5 లక్షలు ,రూ.400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు రూ .3 వేల భృతి తదితర పథకాలు అమలు కానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడ నర్సింహారావు ఏడు దొడ్ల ప్రభాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు సఫావత్ సర్దార్ నాయక్ మాల్ మార్కెట్ డైరెక్టర్లు కడారి శ్రీశైలం యాదవ్, నడింపల్లి యాదయ్య, బల్మూరి విష్ణువర్ధన్, ఎండీ సలీం గజ్జెల యాదగిరిరెడ్డి, బత్తుల విజయ్, మేకల దేవేందర్, బెక్కం రమేశ్ పాల్గొన్నారు.



నాంపల్లి : తిరుమలగిరిలో కూసుకుంట్ల ప్రచారానికి హాజరైన జనం



సమావేశంలో మాట్లాడుతున్న గుండబోయిన అయోధ్య యాదవ్

## యాదవులు అంతా బీఆర్ఎస్ వెంటే

- అఖిల భారత యాదవ సంఘం

చండూరు, నవంబర్ 23 : రాష్ట్రంలో గొల్ల, కుర్మలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో తోడ్పాటునందించారని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు గుండెబోయిన అయోధ్య యాదవ్ అన్నారు. చండూరు లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో యాదవులు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చారని దానిలో భాగంగా మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకున్నామన్నారు. అందుకు ముఖ్యమంత్రి యాదవుల ఆర్థిక పరిపుష్టి కోసం గొర్రెల పంపిణీ చేపట్టారని తెలిపారు. గత పాలకులు యాదవులు పట్టించుకోలేదని సీఎం కేసీఆర్ మాత్రం యాదవులకు కొకాపేటలో 5 ఎకరాల స్థలం ఇచ్చి భవన నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే రెండు విడుతలుగా 7,674 మంది లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ పూర్తి చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ మండలాధ్యక్షుడు ముడిగ ఎరన్న యాదవ్, నల్ల లింగయ్య, ఉడత శంకర్ యాదవ్, మేకల వెంకటేశ్ యాదవ్, చొప్పరి వెంకన్న , పెందోట వెంకటయ్య,ఆవుల శంకర్,వెంకన్న పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూసుకుంట్ల గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి



సంస్థాన్ నారాయణపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 23 : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని 100, 101.102, 103,104 బూత్ పరిధిలో జిల్లా నాయకులు జక్కిడి ధన్వంత్‌రెడ్డి ,పల్లె గోవర్ధన్ రెడ్డితో కలిసి ఆయన గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ప్రజలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మునుగోడు గడ్డ మీద గులాబీ జెండా ఎగురవేయలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె గోవర్ధన్ రెడ్డి, రాసాల వెంకటేశ్,బొడ్డుపల్లి భిక్షం, పులమోని చిరంజీవి, రాచకొండ గిరి, చంద్రశేఖర్, నజీమెద్దిన్, పాలకూర్ల సతీశ్, బాకారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

మునుగోడు: మండలంలోని దుబ్బకాల్వ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కొండ వెంకన్న, వార్డు సభ్యులు జహిరి ఫాతీమాలతీఫ్, కో ఆప్షన్ సభ్యులు దొటి రాధిక, కొండ సురేశ్ సీపీఐకు రాజీనామ చేసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, దుబ్బకాల్వ సర్పంచ్ సాదు మణెమ్మ, సలహాదారు సాదు భిక్షం, బీఆర్ఎస్ గ్రామ శాఖ యాదగిరి పాల్గొన్నారు.



మునుగోడు : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్నఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

# కూసుకుంట్లకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మునుగోడు, నవంబర్ 23 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తు పై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలని తుర్క గూడెం, బట్లకాల్వ, లక్ష్మిదేవి గూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ, కోడలు స్రవంతి, కుమార్తె రమ్య గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మూడోసారి అధికారం రాకతో ప్రజల ముందు ఉంచిన మ్యానిపెస్టోను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజలంతా కారుగుర్తు పై ఓట్లు వేసి మద్దతు తెలపాలలని కొరారు. రంగులు మార్చే నాయకులను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రజల మనిషి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, మండల నాయకులు పాల్దాయి గోవర్ధన్ రెడ్డి, పాలకూరి అశోక్, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

మర్రిగూడ,నవంబర్ 23: బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగామండలంలోని లెంకలపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందన్నారు.కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని వెంకటయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు రేనుకుంట్ల నరేందర్, మాజీ ఎంపీటీసీ ఏర్పుల అంజయ్య, నాయకులు పాక కిరణ్, పోలె మల్లయ్య, ఏర్పుల శేఖర్, వరికుప్పల గంగయ్య, తిప్పర్తి శ్రీరాములు పాల్గొన్నారు.

### కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం

గట్టుప్పల్ : మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్‌తోనే గట్టుప్పల్ మండలం ఎర్పాటైందని బీఆర్ఎస్ ప్రజలంతా ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటిసీ-1 అవ్వారి గీత శ్రీనివాస్, నాయకులుశంకర్ రెడ్డి, తచంద్రశేఖర్, యాదయ్య, వెంకటేశ్, నవీన్, రాములు, నరేశ్, శివ, శ్రీహరి, రమేశ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూసుకుంట్ల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చండూరు, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. చండూరులో గురువారం నిర్వహించిన బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ శాఖ అధ్యక్షుడు, ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని అందుకోసం కారు గుర్తు మీద ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి, నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు, బీఎస్ రెడ్డి, పెండ్యాల గీత, నల్ల లింగయ్య, నందికొండ నర్సిరెడ్డి, చొప్పరి వెంకన్న, మాదగోని వెంకటేశం, జక్కల రవీందర్, బొమ్మరబోయిన వెంకటేశం, ఊరుగుండ్ల వెంకటేశ్వర్లు, పాండు, దాసరి స్వామి పాల్గొన్నారు.



మునుగోడు : తుర్కగూడెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ



గట్టుప్పల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మర్రిగూడ : లెంకలపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు